
సాక్షి
గుంటూరు
శనివారం, 29, జూలై, 2023



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటి మట్టం శుక్రవారం 515.40 అడుగుల వద్ద ఉంది. కుడి కాలువకు 4,940, ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.



28 టీఎంసీలకు చేరిన పులిచింతల

అచ్చంపేట: ఎగువ ప్రాంతాల నుంచి వరద వచ్చి చేరుతుండటంతో పులిచింతల నీటి నిల్వ శుక్రవారం సాయంత్రానికి 28.43 43 టీఎంసీలకు చేరింది.



శివసేవలో కశ్మీర్ న్యాయమూర్తి

అమరావతి: బాలచాముండికా సమేత అమరేశ్వర స్వామిని శుక్రవారం జమ్ము కశ్మీర్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తషిరబ్‌స్తాన్ దంపతులు దర్శించుకున్నారు.

న్యూస్‌రీల్

మణిపూర్‌లో శాంతిని కాంక్షిస్తూ ర్యాలీ

ఏఎన్‌యూలో భారీ ప్రదర్శన



ఏఎన్‌యూ: మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో ఆదివాసీలపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం యూనివర్సిటీలో ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. మహాత్మాగాంధీ విగ్రహం నుంచి యూనివర్సిటీ ప్రధాన ద్వారం వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మణిపూర్‌లో ఆదివాసీలపై జరుగుతున్న హింసను వెంటనే అరికట్టి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. మణిపూర్ ఘటన అనాగరిక చర్య అని ఇలాంటి చర్యలను ప్రజాస్వామ్యం సహించబోదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మణిపూర్‌లో శాంతికి కృషి చేయాలని కోరారు.

టీడీపీ కార్యకర్తలపై కేసు

వినుకొండ(నూజెండ్ల) : వినుకొండ పట్టణంలో గురువారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిపై టీడీపీ అల్లరి మూకలు, మాజీ ఎమ్మెల్యే జీవీ అనుచరులు దాడి చేసిన నేపథ్యంలో పోలీసులు దాడికి బాధ్యులైన వారిపై కేసు నమోదు చేశారు. దాడిలో ఎమ్మెల్యే గన్‌మెన్ షేక్ నబి సాహెబ్‌కు గాయాలయ్యాయి. గన్‌మెన్ ఫిర్యాదు మేరకు టీడీపీ నాయకులు జగ్గారావు, పి.వి.సురేష్, గడిపూడి విశ్వనాథం, పఠాన్ ఆయూబ్‌ఖాన్, తూమాటి కాశీ, నర్రా కిషోర్, వీరగంధం ప్రశాంత్, మీసాల మురళీ కృష్ణతో పాటు మరో 200 మంది కార్యకర్తలపై 147,148,341,353,332,324, ఆర్/డబ్ల్యూ 149 ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రతిభా బాల పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్–2024కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారిత అధికారి బి.మనోరంజని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రీడలు, సామాజిక సేవ, సైన్స్, టెక్నాలజీ, పర్యావరణం, కళలు, కొత్త ఆవిష్కరణల రూపకల్పనలో ప్రతిభ చూపిన బాలలు (ఆగస్టు 31 నాటికి 18 సంవత్సరాలు నిండని వారు) బాల పురస్కార్ కోసం ఆన్‌లైన్‌లో హెచ్‌టీటీపీఎస్://అవార్డ్స్.జీఓవీ.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రోప్ స్కిప్పింగ్ జట్ల ఎంపిక



తాడేపల్లిరూరల్: రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ జట్లను ఎంపిక చేసినట్లు అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్.శివ శుక్రవారం తెలిపారు. ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గీతాంజలి స్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. శని, ఆదివారాల్లో కర్నూలులో నిర్వహించనున్న పోటీలకు క్రీడాకారులు హాజరవుతారని చెప్పారు. సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు షాహిన్, పవన్, అంకమ్మరావు, ప్రవల్లిక, శిరీష, సుజాత పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నామినేషన్లు

నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): గుంటూరు నగర పాలక సంస్థ స్థాయి సంఘ (స్టాండింగ్ కమిటీ) ఎన్నికకు ఐదుగురు నామినేషన్లు వేశారని నగర కమిషనర్ కీర్తి చేకూరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు ఈ నెల 22న నోటిఫికేషన్ ఇచ్చామని వెల్లడించారు. ఆగస్టు 11న ఎన్నిక జరగనుందని, ఈ నెల 27 నుంచి ఆగస్టు 1 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఆగస్టు 2న నామినేషన్ల పరిశీలన నిర్వహించి, అర్హత కలిగిన వారి లిస్టును అదేరోజు పబ్లిష్ చేస్తామని వెల్లడించారు. ఆగస్టు 7 వరకు నామినేషన్ల ఉపసంహరణ చేసుకోవడానికి గడువు ఉందని, అదే రోజు ఫైనల్ లిస్టు పబ్లిష్ చేస్తారని పేర్కొన్నారు. ఆగస్టు 11న నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, అదే రోజు 3 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తామని వివరించారు.

దుష్టజీవి దౌర్జన్యకాండ

- నిత్యం అసత్య ఆరోపణలే
- రాజకీయ కుట్రలే
- ఇదీ టీడీపీ వినుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి జీవీ ఆంజనేయులు తీరు
- సొంత డెయిరీ ఫాంలో గుంతలు తవ్వితే ప్రభుత్వ భూమిలో ఎమ్మెల్యే అక్రమ మైనింగ్ అంటూ వింత ఆరోపణలు
- బొల్లా వ్యక్తిగత ఎస్టేట్‌లోకి దౌర్జన్యంగా వెళ్లి వీరంగం
- టీడీపీ చొరబాటుపై డెయిరీ సిబ్బంది ఫిర్యాదు చేస్తే అక్రమ కేసులంటూ గగ్గోలు
- నేరుగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిపైనే దాడులు
- గత ప్రభుత్వ హయాంలో రూ.వందల కోట్ల దోపిడీ !
- నకిలీ బయో వ్యాపారంలో రైతులను నిండా ముంచిన వైనం



తన సొంత స్థలంలో డెయిరీ ఫాం కోసం తవ్విన గుంతను రెవెన్యూ అధికారులకు చూపుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

సాక్షి, నరసరావుపేట: జర్మనీ నియంత హిట్లర్ వద్ద ప్రసార శాఖ మంత్రిగా పనిచేసిన గోబెల్స్ అబద్ధాలను విపరీతంగా ప్రచారం చేయించి ప్రజలను నిజమని నమ్మించేవారట. అదే గోబెల్స్ సిద్ధాంతాన్ని తొలి నుంచి చంద్రబాబు, ఆయన వెంట నడిచే నాయకులు పాటిస్తూంటారు. తమ అనుకూల మీడియాలో అబద్ధాలను ప్రచారంలోకి తెచ్చి నిజమని ముద్రవేసే యత్నం చేస్తుంటారు. వినుకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి జీవీ ఆంజనేయులు ఈ గోబెల్స్ సిద్ధాంతంలో దిట్ట. నిత్యం అధికారపార్టీ, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిపై అసత్య ఆరోపణలు చేసి, తన అనుకూల మీడియాలో ప్రచారం చేసి రాజకీయాలు చేస్తుంటారు. అది కాస్త అడ్డం తిరిగితే తప్పించుకునేందుకు భౌతిక దాడులూ చేయించడం ఆయనకు పరిపాటిగా మారింది.

సొంత డెయిరీ ఫాంలో గుంత తవ్వితే..

వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నాలుగేళ్లుగా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందుతున్నారు. వెనకబడిన వినుకొండ నియోజకవర్గంలో రూ.కోట్లు ఖర్చు చేసి ఓ పెద్ద డెయిరీ ఫాంను ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు రెండు వేల మందికి ఉపాధి కల్పించేందుకు పనులు ప్రారంభించారు. అందులో భాగంగా ఆవుల నుంచి పాలు పిండేందుకు సుమారు రూ.2 కోట్ల విలువ చేసే ఆటోమేటిక్ మిల్క్ మిషన్ ఏర్పాటుకు తన సొంత పొలంలో 20 అడుగుల గుంతను తీసి మట్టిని సమీపంలో కుప్పలుగా పోశారు. దీన్ని ఎలాగైనా రాజకీయంగా వాడుకునేందుకు జీవీ ఆంజనేయులు ఆ డెయిరీ ఫాంకు సమీపంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 1 నుంచి మట్టిని వందల ట్రిప్పులు తన పొలానికి అక్రమంగా ఎమ్మెల్యే తోలుకున్నారంటూ జీవీ ఆంజనేయులు ప్రచారం చేశారు. వందలాది మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే డెయిరీ ఫాంలోకి ప్రవేశించి తమ అనుకూల మీడియాలో ప్రసంగాలు చేశారు. కొంత ఆస్తిని నష్టపరిచారు. దీనిపై డెయిరీ మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.



ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్ అంటూ జీవీ నిరసన (ఫైల్)

ఎమ్మెల్యేపై దాడికి కుట్ర

ఎమ్మెల్యే సొంత పొలంలో జరుగుతున్న నిర్మాణాలను పక్కదారి పట్టించి మట్టి అక్రమ రవాణా అంటూ ప్రచారం చేయడంతో వినుకొండ ప్రజలు జీవీ ఆంజనేయులు చేస్తున్న రాద్ధాంతంలోని అసలు నిజాన్ని అర్థం చేసుకొని అసహ్యించుకున్నారు. దీనిని పక్కదారి పట్టించేందుకు ఎమ్మెల్యే బొల్లాపై తన అనుచరులతో దాడికి దిగారు. తన ఫేస్‌బుక్ ఖాతాలో 'ఎమ్మెల్యే బొల్లాను పరిగెత్తించిన టీడీపీ' అని పోస్టులు పెట్టి ఉదయానికి బొల్లా కవ్వించారంటూ మాటమార్చారు. టీడీపీ ధర్నాకు పోలీసుల నుంచి అనుమతి తీసుకోలేదు.

మరుగుదొడ్లనూ వదలలేదు

మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తన పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మరుగుదొడ్లనూ వదలకుండా అవినీతి చేశారు. ఈపూరు మండలంలోని ఊడిజర్లలోనే లబ్ధిదారులకు తెలియకుండా టీడీపీ నేతలు రూ.35 లక్షల మేర దోచుకున్నారు. ఒకే ఇంటి కుటుంబ సభ్యుల పేర్లతో మరుగుదొడ్లు నిర్మించకుండానే నిర్మించినట్లు సృష్టించి పాత దొడ్లకు బిల్లులు చేసుకుని ప్రభుత్వ సొమ్ము కాజేశారంటూ అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి.

జీవీ బయో వ్యాపారంతోనూ రైతులకు నష్టాలు

వివిధ రకాల కంపెనీల పేరుతో రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, పక్క రాష్ట్రాల్లోనూ భారీ ఎత్తున జీవీ చేసిన నకిలీ బయో వ్యాపారంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ వ్యవహారంలో నెల్లూరు జిల్లా వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట, చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి, తిరుపతి, ప్రకాశం, కర్నూల్ సహా పక్క రాష్ట్రాల్లోనూ కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో జీవీ కంపెనీల్లో చిరుద్యోగులు ఇరుక్కున్నారు. జైలు శిక్షలూ అనుభవించారట. ఇలా వందల కోట్ల అక్రమార్జన వెనకేసుకున్న జీవీ నేడు నీతి సూక్తులు చెప్పడంతో వినుకొండ ప్రజలు నవ్వుకుంటున్నారు.

'జీవి'తమంతా అవినీతి

ప్రతిపక్షంలో ఉండి ఇన్ని నీతి కథలు చెబుతున్న జీవీ ఆంజనేయులు గతమెంతో అవినీతిమయమని వినుకొండ ప్రజలు కథలుకథలుగా చెబుతున్నారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక నీరు–చెట్టు, ఇసుక, మట్టి, ఇలా దేన్నీ వదలకుండా దొరికినంత అడ్డంగా దోచేశారట. బంధువులు, బినామీల ద్వారా పోరంబోకు, అగ్రహారం భూములను అడ్డంగా ఆక్రమించారని విమర్శలు ఉన్నాయి. నిరుపేదలకు ప్రభుత్వాలిచ్చిన భూముల్లో అక్రమంగా చేపల చెరువులు తవ్వేశారట. బొల్లాపల్లి మండలం అయ్యన్నపాలెం అగ్రహారంలో 450 ఎకరాల కొత్తచెరువు భూమిలోని సర్వే నంబర్–439లో సుమారు 180 ఎకరాలు జీవీ ఆంజనేయులు, ఆయన బావమరిది కె.నరసింహారావు, బినామీల ద్వారా ఆక్రమించుకున్నారని విమర్శలు ఉన్నాయి. గుమ్మనంపాడులోనూ ఇనాం భూములను జీవీ బినామీలతో ఆక్రమించారని ఆ గ్రామస్తుల ఆవేదన. వినుకొండ రూరల్ మండలం నడిగడ్డ పంచాయతీ కొప్పుకొండలో వాగు, పోరంబోకు భూములను జీవీ తన బంధువుల పేరు మీదకు మార్చుకొని చేపల చెరువులను నిర్వహించారు. జీవీ ఆంజనేయులు కనుసన్నల్లో రేషన్ బియ్యం మాఫియా 2014 నుంచి 2019 మధ్య పెద్ద ఎత్తున సాగిందని సమాచారం. నీరు–చెట్టు పథకంలో అవినీతికి పాల్పడ్డారని విమర్శలు ఉన్నాయి.



బొల్లాపల్లి మండలం అయ్యన్నపాలెంలో జీవీ ఆక్రమించారని చెబుతున్న భూములు

గుండ్లకమ్మకు గుండెకోత



గత ప్రభుత్వ హయాంలో గుండ్లకమ్మ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా (ఫైల్)

నూజెండ్ల మండలంలోని ములకలూరు, ఐనవోలు, పువ్వాడ, జంగాలపల్లి ఉప్పలపాడు, తదితర గ్రామాల్లో గుండ్లకమ్మ నదిలో ఇసుక అక్రమ రవాణా చేసి రూ.కోట్లు దండుకున్నారనే విమర్శలూ టీడీపీ నేతలపై ఉన్నాయి. నియోజకవర్గంలోని చెరువుల్లో మట్టిని అక్రమంగా తవ్వి మట్టిని అమ్మి రూ.కోట్లు గడించారని సమాచారం. బొల్లాపల్లి మండలం పేరూరుపాడు గ్రామంలో ఉన్న 1,065 ఎకరాల చెరువులో ఇటుకల తయారీకి ఉపయోగించే మట్టిని తవ్వి 30 వేలకు పైగా ట్రక్కులను ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో ట్రక్కు రూ.3 వేల నుంచి 5 వేలకు అమ్ముకున్నారని ప్రచారం నడిచింది.

పర్యావరణంతోనే మనిషి మనుగడ



మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి దంపతులు, జేసీ రాజకుమారి, సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ, తదితరులు

కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

తాడికొండ: మనిషి మనుగడ పర్యావరణంపైనే ఆధారపడి ఉందని, నానాటికీ తరిగిపోతున్న అడవులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తాడికొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన సతీసమేతంగా పాల్గొన్నారు. కలెక్టర్, ఆయన సతీమణి వాసంతితోపాటు జేసీ జి.రాజకుమారి, సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఆర్డీఓ ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులతో మొక్కలు నాటించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐఏఎస్ అధికారుల సతీమణులు, మహిళా ఐఏఎస్‌లు మొక్కలునాటే కార్యక్రమాన్ని చేపట్టి ముందుకు తీసుకెళ్తున్నారని వివరించారు. జిల్లాలో కలెక్టర్‌గా తాను, తన సతీమణితోపాటు జేసీ, సబ్ కలెక్టర్, జిల్లా మహిళా అధికారుల సమష్టి కృషితో ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. జిల్లాలో దాదాపు 22 వేలకుపైగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని పేర్కొన్నారు. చిన్నారులకు చెట్ల వలన కలిగే లాభాలు తెలియజేయడం కోసమే మొక్కలు నాటే కార్యక్రమానికి గురుకులాన్ని ఎంపిక చేసినట్లు వివరించారు. అటవీ శాఖ, హార్టికల్చర్ విభాగం ద్వారా మొక్కలు ఉచితంగా పంపిణీకి ఆదేశాలిచ్చామని చెప్పారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల పోషకాహార ప్రదర్శన స్టాల్‌ను కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్వో కె.చంద్రశేఖరరావు, సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదనరావు, ఆర్డీఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి మహబూబ్ బాషా, డీఈఓ శైలజ, ఐసీడీఎస్ పీడీ మనోరంజని, సీపీఓ శేషశ్రీ, జిల్లా పౌర సరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ లక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాభాయి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమకుమారి, గురుకుల పాఠశాల జిల్లా కో–ఆర్డినేటర్ కె.పద్మజ, హ్యాండ్‌లూమ్స్ శాఖ ఏడీ వనజ, తహసీల్దార్ ఫణీంద్రబాబు, ఆర్ఐ వంశీకృష్ణ, ప్రిన్సిపల్ మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

ఫోర్టిఫైడ్ బియ్యంతో రక్తహీనత నివారణ

- రైస్‌కార్డు లబ్ధిదారులకు ఆగస్టు ఒకటి నుంచి పంపిణీకి చర్యలు
- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి పద్మశ్రీ

నరసరావుపేట: జాతీయ ఆహార భద్రతా చట్టం ద్వారా జిల్లాలోని రైస్ కార్డు లబ్ధిదారులకు ఆగస్టు ఒకటో తేదీ నుంచి ప్రభుత్వం ఫోర్టిఫైడ్ బియ్యాన్ని సరఫరా చేస్తోందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎస్.పద్మశ్రీ శుక్రవారం చెప్పారు. జిల్లా అంతటా మధ్యస్థ సన్నరకం బియ్యాన్ని సార్టెక్స్ చేసి అత్యుత్తమ పోషక విలువలతో కూడిన ఫోర్టిఫైడ్ బియ్యంగా మార్చి పంపిణీ చేయనున్నట్టు వివరించారు. మహిళలు, పిల్లల్లో పోషకాహార లోపం అధికంగా ఉన్నందున దీనిని అధిగమించేందుకు ఈ ఫోర్టిఫైడ్ బియ్యం ఉపకరిస్తోందని, ఈ బియ్యంలో విటమిన్–బీ 12, ఫోలిక్‌యాసిడ్, ఐరన్ ఉంటాయని, దీనివల్ల రక్తహీనత తగ్గుతుందని వెల్లడించారు. అందరూ ఈ బియ్యాన్ని వాడాలని సూచించారు. ఈ బియ్యంతో నాడీ వ్యవస్థ పనితీరు కూడా మెరుగుపడుతుందని చెప్పారు. ఈ బియ్యం కడిగే సమయంలో నీటిపై తేలిన బియ్యాన్ని తొలగించకుండా కలిపి వండుకోవాలన్నారు. బియ్యాన్ని కడిగిన నీటితోనే వంట చేసుకోవాలని సూచించారు. ఇదిలా ఉంటే ఫోర్టిఫైడ్ నాణ్యమైన గోధుమపిండి కేజీ పాకెట్ రూ.16కే జూలై నుంచే పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ఈనెలలో 58,096 మందికి గోధుమపిండి అందజేసినట్టు తెలిపారు. ఆగస్టు నెల నుంచి ఫోర్టిఫైడ్ బియ్యంతోపాటు గోధుమపిండి, చక్కెర సరఫరా చేస్తామని వెల్లడించారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ కమిటీ

సాక్షి ప్రతినిధి, గుంటూరు: తాడేపల్లిలోని కేఎల్ యూనివర్సిటీలో ఇటీవల వరుసగా జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ కమిటీని నియమిస్తూ కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం పశ్చిమబెంగాల్‌కు చెందిన విద్యార్థి ఆత్మహత్య చేసుకోగా శుక్రవారం కర్నూలుకు చెందిన విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇద్దరూ బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీలో ఇటీవల జరిగిన అన్ని ఆత్మహత్యలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ విచారణ కమిటీలో తెనాలి సబ్ కలెక్టర్, మంగళగిరి డీఎస్పీ, కళాశాల విద్య ఆర్జేడీలను సభ్యులుగా నియమించారు.

నర్సింగ్ ట్యూటర్స్‌గా ప్రమోషన్లు

గుంటూరు మెడికల్ : గుంటూరు నర్సింగ్ కళాశాలలో ఖాళీగా ఉన్న నర్సింగ్ ట్యూటర్స్ గ్రేడ్–2 పోస్టులను శుక్రవారం ప్రమోషన్ కౌన్సెలింగ్ నిర్వహించి భర్తీ చేశారు. గుంటూరు నర్సింగ్ కళాశాలలో ఏడు పోస్టులను, ఒంగోలు నర్సింగ్ కళాశాలలో ఒక పోస్టును గుంటూరు ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు (ఆర్డీ) డాక్టర్ జొన్నలగడ్డ యాస్మిన్ కౌన్సెలింగ్ నిర్వహించి స్టాఫ్ నర్సులుగా పనిచేస్తూ బీఎస్సీ నర్సింగ్ అర్హత ఉన్నవారితో భర్తీ చేశారు. సకాలంలో ప్రమోషన్లు కల్పించినందుకు ఆర్డీకి నర్సింగ్ యూనియన్ నేతలు బెల్లంకొండ శైలజ, వెల్లంపల్లి పద్మజ కృతజ్ఞతలు తెలిపారు.

లండన్‌లో మృతి చెందిన విద్యార్థికి అంత్యక్రియలు

గొడవర్రు(చేబ్రోలు): చేబ్రోలు మండలం గొడవర్రు గ్రామానికి చెందిన ఆరాధ్యుల కిరణ్‌కుమార్ లండన్‌లో ఉన్నత విద్యనభ్యసిస్తూ అక్కడ రోడ్డు ప్రమాదంలో మరణించటంతో శుక్రవారం స్వగ్రామంలో బంధుమిత్రులు, సన్నిహితుల నడుమ అంత్యక్రియలు నిర్వహించారు. గత నెలలో చోటుచేసుకున్న ప్రమాదంలో అతను మృతి చెందిన విషయం తెలిసిందే. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఆరాధ్యుల యజ్ఞనారాయణ, భూలక్ష్మి దంపతుల చిన్న కుమారుడు కిరణ్‌కుమార్(25). ఉన్నత విద్య కోసం రెండేళ్ల కిందట లండన్ వెళ్లాడు. అక్కడ ఎంఎస్ పూర్తి చేసిన కిరణ్‌కుమార్ ఉద్యోగ యత్నాల్లో ఉన్నాడు. యువకుడు గత నెల 26వ తేదీన బైక్‌పై వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ కారు ఢీకొట్టింది. కిరణ్‌కుమార్ చికిత్స పొందుతూ మరణించటంతో నెల రోజుల తరువాత ప్రవాస భారతీయుల సహకారంతో మృతదేహాన్ని విమానంలో హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. గురువారం అర్ధరాత్రి గొడవర్రుకు మృతదేహాన్ని తీసుకొచ్చారు. కుమారుడు విగతజీవిగా తిరిగి రావటంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

నకిలీ నోట్లతో బంగారు వ్యాపారికి టోకరా

తాడేపల్లి ముఠా దందా

- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు
- 20 రోజులు గడుస్తున్నా కనిపించని పురోగతి

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో జరిగిన ఓ ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. డబ్బుల మార్పిడి పేరుతో నకిలీ నోట్లు ఇచ్చి ఓ బంగారు వ్యాపారికి టోకరా వేసిన ఘటన జరిగి 20 రోజులు అవుతున్నా ఆ కేసులో పోలీసులు ఎటువంటి పురోగతీ సాధించలేదు. చేతికి దొరికిన దొంగలను వదిలేసి ఏమీ తెలియనట్లు పోలీసులు నటిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు కర్నూలు జిల్లా ఆత్మకూరు నుంచి వలస వచ్చి తాడేపల్లి సీతానగరంలో నివాసముంటూ పలు నేరాల్లో నిందితుడిగా ఉన్న రంగస్వామి కొంతమంది యువకులతో కలిసి రూ.2 వేల నోట్లు కోటి రూపాయలు ఇస్తే, రూ.80 లక్షలు రూ.500 నోట్లు ఇస్తానంటూ తెనాలిలో బంగారు వ్యాపారం చేసుకునే శివను నమ్మించారు. జూలై 9న తాడేపల్లి మంగళగిరి మధ్యలో ఉన్న డిలైట్ దాబా వెనుక తమ నివాసంలో డబ్బులు ఇస్తామని చెప్పి పిలిపించారు. దీనికోసం అప్పటికప్పుడు ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నారు. అట్టపెట్టెల్లో పైన, కింద అసలు రూ.500 నోట్లు పెట్టి, మిగిలినవి నకిలీ నోట్లు పెట్టారు. తెనాలి నుంచి వచ్చిన బంగారు వ్యాపారి శివ రూ.500 నోట్ల అట్టపెట్టెలను చూశారు. అనంతరం రూ.2 వేల నోట్లు రంగస్వామికి ఇచ్చారు. ఈ సందర్భంగా శివను కొంచెం సేపు మాటల్లో పెట్టిన రంగస్వామి ముఠా చివరకు పోలీసులు వస్తున్నారంటూ కోటి రూపాయలు విలువైన రూ.2 వేల నోట్లను తీసుకుని పరారయ్యారు. అనంతరం శివ అట్టపెట్టెల్లో ఉన్న నోట్లను పరిశీలించగా అన్నీ నకిలీ నోట్లు కావడంతో లబోదిబోమంటూ తాడేపల్లి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు జూలై 9న కేసు నమోదు చేశారు. సొమ్ముతో పరారైన రంగస్వామి, అతని భార్య భార్గవి, అత్త రూతు కోసం పోలీసులు వెతుకులాట ప్రారంభించారు. వీరితోపాటు తాడేపల్లికి చెందిన పాత నేరస్తులు భరత్, మనోజ్, శ్రీను ఉన్నట్లు గుర్తించారు. భరత్, మనోజ్, శ్రీనుతోపాటు కారు డ్రైవర్, మరో వ్యక్తిని ఈ మధ్యకాలంలో చెన్నైలో అదుపులోకి తీసుకున్నారని సమాచారం. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో విచారించకుండా గుంటూరు సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌లో వారిని నాలుగు రోజులపాటు విచారణ చేసినట్టు తెలిసింది. చివరకు ఏమి జరిగిందో ఏమో కానీ పోలీసుల అదుపులో ఉన్న వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపేసినట్టు సమాచారం. వారి వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా రికవరీ చేయలేదు. శివను మోసం చేసి తీసుకున్న రూ.కోటిలో రూ.25 లక్షలు భరత్‌కు, మనోజ్‌కు, శ్రీనుకు ఇవ్వగా మరో రూ.3 లక్షలు స్థానికంగా ఉన్న ఓ నాయకుడికి ఇచ్చి ఎటువంటి ఇబ్బంది ఏర్పడినా సెటిల్ చేయాలని చెప్పి రంగస్వామి కోరినట్టు తెలుస్తోంది. అనంతరం అతను భార్య భార్గవి, అత్త రూతుతో కలిసి హైదరాబాద్ పరారైనట్లు సమాచారం.



నిందితుడు రంగస్వామి (ఫైల్)

నోట్ల మార్పిడి ఘటన వాస్తవమే

నోట్ల మార్పిడి ఘటన వాస్తవమే. దీనిపై కేసు నమోదు చేశాం. ప్రధాన నిందితుడు రంగస్వామి కోసం గాలింపు చేపట్టాం. అతడితోపాటు అతని అనుచరులూ పరారీలో ఉన్నారు. వారు ఉపయోగించిన కారు డ్రైవర్‌ను, మరో వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించాం. వారి వద్ద ఎటువంటి సమాచారం లభ్యం కాలేదు. త్వరలోనే నిందితుడు రంగస్వామిని, అందులో పాలుపంచుకున్న వారిని అరెస్ట్ చేస్తాం.

– శేషగిరి, సీఐ, తాడేపల్లి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఏపీసీపీడీసీఎల్ సీఆర్డీఏ సర్కిల్ ఎస్ఈ విజయ్‌కుమార్

తాడికొండ: ఏపీలో కురుస్తున్న కుండపోత వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీసీపీడీసీఎల్ సీఆర్డీఏ సర్కిల్ ఎస్ఈ పి.విజయ్‌కుమార్ సూచించారు. వర్షాల వల్ల విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాల పర్యవేక్షణకు జిల్లా కేంద్రాల్లోని సూపరింటెండింగ్ ఇంజినీర్ల కార్యాలయాల్లో ఈఈ/టెక్నికల్ నియంత్రణలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఇప్పటికే ఉన్న టోల్ ఫ్రీ నంబరు 1912కు అదనంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని, తుఫాను లేదా అధిక వర్షాల వల్ల విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాలకు సంబంధించి అన్ని పనులు పూర్తయ్యే వరకు 24/7 ఈ కేంద్రాలు పనిచేస్తాయని పేర్కొన్నారు. ప్రజలు తమ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, స్తంభాలు/ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడం, ఇతర సరఫరా సంబంధిత సమస్యల పరిష్కారానికి ఆయా సర్కిల్ పరిధిలోని నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

విద్యుత్ సమస్యలపై సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు ఇలా..

ప్రాంతం	ఫోన్ నంబర్
సీఆర్‌డీఏ	83310 92947
గుంటూరు	94408 17526/08632 237755
విజయవాడ	9440817561
ఒంగోలు	94408 17491/0859 223248

సేవా కార్యక్రమాలతో లక్ష్యానికి చేరువ

- బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ
- మామిళ్లపల్లి గ్రామస్తులకు యాంజియోగ్రాం పరీక్షలు


యాంజియోగ్రాం పరీక్షలు చేయించుకున్న మహిళలతో బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ, డాక్టర్ విజయ చైతన్య

కొరిటెపాడు(గుంటూరు): గ్రామస్థాయిలో సంక్షేమ సేవా కార్యక్రమాలను సమర్థవంతగా, ప్రయోజనాత్మకంగానూ నిర్వహించడం 'జగనన్న సంక్షేమ సంవత్సరం' కార్యక్రమాల లక్ష్యాన్ని విజయవంతంగా చేరుకోవడానికి దోహదపడుతోందని బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. జగన్నామ సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న మీ గుండె పదిలం హృదయ సంబంధ వ్యాధుల ఉచిత చికిత్స ప్రక్రియలో భాగంగా శుక్రవారం పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన 15 మందికి యాంజియోగ్రాం పరీక్షలను విజయవాడలోని మెడ్ స్టార్ హాస్పిటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన మామిళ్ళపల్లిలో నిర్వహించిన గుండె జబ్బుల పరీక్ష శిబిరంలో 186 మందికి ఇ.సి.జి., ఎకో పరీక్షలలో 36 మందికి తదుపరి పరీక్షలు అవసరమని తేలడంతో వారందరికీ యాంజియోగ్రాం పరీక్షలు చేసేందుకు బజరంగ్ ఫౌండేషన్‌ఏర్పాట్లు చేసిందన్నారు. వారందరికీ గురువారం సమాచారం ఇచ్చి శుక్రవారం ఉదయం ప్రత్యేక వాహనంలో విజయవాడ హాస్పిటల్‌కు బజరంగ్ సిబ్బంది తరలించడం జరిగిందని తెలిపారు. గుండె జబ్బుల పరీక్షలతో పాటు చికిత్సకు కూడా తగిన అవకాశాలు ఉండడంతో ఈ ప్రక్రియ ఆసాంతం విజయవంతంగా సాగుతోందన్నారు. మెడ్‌స్టార్ హాస్పిటల్‌లో పరీక్షలు చేయించుకున్న వారిలో ఇద్దరికి శస్త్ర చికిత్స, ఒకరికి పేస్ మేకర్, ముగ్గురికి స్టంట్స్ వేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా తదుపరి వైద్య చికిత్స అవసరం కావడంతో ఆ ఏర్పాట్లను కూడా బజరంగ్ ఫౌండేషన్ చేస్తోందని వెల్లడించారు. సమాజం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే వైద్య, విద్యా రంగాలు పటిష్టంగా ఉండాలన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో వారి ఆశయాలు, లక్ష్యాల సాధనలో బజరంగ్ ఫౌండేషన్ నిరంతరం శ్రమిస్తోందన్నారు. అందులో భాగంగానే 'జగన్నామ సంక్షేమ సంవత్సరం కార్యక్రమంలో మీ గుండె పదిలం' కార్యక్రమాన్ని మరిన్ని గ్రామాలలో చేపట్టి వయస్సు మీరిన వృద్ధులకు వారి గడపల్లోనే వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సను, మందులను అందజేయనున్నట్లు ఆయన వివరించారు. బజరంగ్ ఫౌండేషన్ సీఈఓ మురళీకృష్ణ మెడ్‌స్టార్ ఆసుపత్రిని సందర్శించి పరీక్షలకు వచ్చిన వారికి మానసిక స్థైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు అంబటి మురళీకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేసి, జగనన్నతో మా గుండె పదిలం అంటూ నినదించారు. చికిత్స ప్రక్రియను చేపట్టిన మెడ్‌స్టార్ హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్ విజయ చైతన్య, సిబ్బందిని అభినందించారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

గుంటూరు వెస్ట్: రైతుల ఆదాయం పెంచడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ ఎస్.శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో జేసీ మాట్లాడుతూ జిల్లాలో 27,651 మంది కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు మంజూరు చేశామన్నారు. 2389 కౌలు రైతులకు రూ.15.35 కోట్లు పంట రుణాలు మంజూరు చేశామని తెలిపారు. 1650 క్వింటాళ్ల వరి బీపీటీకి 5204 రకం విత్తనాలు రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేశామని చెప్పారు. జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎస్.శివరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నోపనులు చేపడుతోందని కొనియాడారు. ఆర్బీకేల ద్వారా జింక్ సల్ఫేట్ 21 శాతాన్ని సరఫరా చేయాలన్నారు. గ్రామాల్లో డొంక రోడ్ల నిర్మాణం కోసం ఎన్ఆర్ఎస్ నిధులు మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు రాయితీపై అందించాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

బీసీసీఐ అంపైర్‌గా మనోజ్ సాయి



గుంటూరు వెస్ట్(క్రీడలు): బీసీసీఐ లెవెల్ టు అంపైర్‌గా గుంటూరుకు చెందిన మనోజ్ సాయి అర్హత సాధించాడు. దేశ వ్యాప్తంగా అత్యంత కఠినంగా నిర్వహించే ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం ద్వారా స్టేట్, రంజీ మ్యాచ్‌లకు అంపైరింగ్ చేసే అవకాశం లభిస్తుంది. దీంట్లో ప్రతిభ ఆధారంగా ఐపీఎల్ మ్యాచ్‌ల అంపైరింగ్‌కు ఎంపిక చేస్తారు. మనోజ్ సాయి ఆంధ్రా నుంచి 19 రంజీ మ్యాచ్‌లతోపాటు సౌత్ ఇండియా, ధియోధర్ ట్రోఫీ, ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడారు. కుడిచేతి బ్యాటింగ్‌తోపాటు వికెట్ కీపింగ్ అనుభవం ఉంది. మనోజ్ సాయి ప్రస్తుతం ఎంఎస్‌కే ప్రసాద్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ జనరల్ మేనేజర్(ఆపరేషన్స్)గా పనిచేస్తున్నాడు.

- నరసరావుపేటలో ఆగస్టు 20 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ విజయవంతమయ్యేలా తమకు కేటాయించిన పనులు పూర్తిచేయాలనీ జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను శుక్రవారం ఆదేశించారు.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
గ్రౌండ్ & 1వ అంతస్తు, 31-31-21, నారాయణ భవన్, సాయిబాబా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020

ఒ.ఎ.నెం.607 ఆఫ్ 2019

[illegible]

పిటిషన్ :
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుంటూరు మెయిన్ బ్రాంచి, కొత్తపేట, గుంటూరు జిల్లా తరఫున సీనియర్ మేనేజర్ ..... బ్యాంక్ అర్జీదారు
మరియు
1) మెస్సర్స్ [illegible] ట్రేడర్స్ తరఫున పార్ట్నర్స్ : 1) [illegible] బాలకృష్ణ, 2) [illegible] మరియు ఇతరులు
ప్రతివాదులు చిరునామా : [illegible]
సమ్మన్సుతో కూడిన ఉత్తర్వులు
[illegible] 25-08-2023 [illegible] 10-30 [illegible]
[illegible]
సం/- రిజిస్ట్రార్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ఎ.ఆర్.ఎం బ్రాంచ్, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఫోన్: 8331011695, 0866-2486566, ఇ-మెయిల్ ఐడి: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిర/చరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచిల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిర/చరాస్తుల ను తేది 14.08.2023 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు ఋణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 14.08.2023, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్ ఖాతా నెం. 209272434 కు తేది: 11.08.2023, సా॥ 4.30 గం.ల లోపుగా చెల్లించవలెను.

క్రమ సం.	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు M/s బాలాజీ కలర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న [illegible] మరియు [illegible] వాసుమల్లేశ్వరి.	రూ. 40.17 లక్షలు	గుంటూరు [illegible] డోర్ నెం. 16-17-25[illegible] 559 [illegible] 200 చ॥గ॥ల ఖాళీ నివాసపు స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 16.00 లక్షలు	రూ. 1.60 లక్షలు
2	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ రాఘవేంద్ర కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ యాతం రాఘవేంద్ర రెడ్డి	రూ. 289.08 లక్షలు	[illegible] సర్వే నెం. 144/3, 8/2B, 8/1B, 8/3, 8/4, 144/6 [illegible] సర్వే నెం. 280/3B, ప్లాట్ నెం. 101, సమీప డోర్ నెం. 4-77, సేల్‌డీడ్ నెం. 2306/2013, తేది 01-11-2013 ప్రకారం శ్రీ యాతం [illegible] శ్రీనివాసరెడ్డి పేరునగల 263.33 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 6.00 లక్షలు	రూ. 60,000/-
3	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ సాయి శ్రీ [illegible] కార్పొరేషన్, శ్రీమతి [illegible]	రూ. 256.50 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] డి.నెం. 2-60, [illegible] 181, సేల్ డీడ్ 3520/2015, తేది: 21.04.2015 ప్రకారం [illegible] 871.20 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 14.00 లక్షలు	రూ. 1.40 లక్షలు
4	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ విజయసాయి కాటన్ కార్పొరేషన్ [illegible] శ్రీ ఓ.యన్. సురేష్ కుమార్. ఉమ్మడియల్ బ్యాక్లు బకాయి: రూ. 2,71,03,230/-	రూ. 2257.47 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] డ.నం. 78/[illegible] ప్లాట్ నంబ. 1 నుండి 8, 12 నుండి 16, 20,21 ,25,27,28,30,31,38,39,40,41, డాక్యుమెంట్ నం.3837, తేది 17.07.2009 ప్రకారం [illegible] పేరునగల 4544 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 69.00 లక్షలు	రూ. 6.90 లక్షలు
5	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ శ్రీ సాయి దివ్య కాటన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ కె.శ్రీనివాసులు.	రూ. 407.24 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, [illegible] గ్రామం డి.నం. 460/151ఎ. డాక్యుమెంట్ నం. 1180/2013 తేది 05.03.2013 ప్రకారం శ్రీ [illegible] శ్రీనివాసులు గారికి చెందిన ఎ. 0.49 సెంట్లు ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 36.00 లక్షలు	రూ. 3.60 లక్షలు
			ఆస్తి నెం-2: [illegible] డాక్యుమెంట్ నెం.179/2013, తేది: 11.01.2013 ప్రకారం శ్రీ [illegible] శ్రీనివాసులు గారికి చెందిన ఎ. 0.29 సెంట్లు ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 32.00 లక్షలు	రూ. 3.20 లక్షలు
6	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ సిరి కాటన్ కార్పొరేషన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్నర్లు శ్రీ పెరుమాళ్ళ సాయి సురేష్ కుమార్ & శ్రీమతి పెరుమాళ్ళ జెట్ శిరీష.	రూ. 1400.37 లక్షలు	గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, [illegible] గ్రామం, పాత డి.నం. 71, క్రొత్త డి.నం. 74/3, డాక్యుమెంట్ నం. 2106/2013, తేది 09.05.2013 ప్రకారం శ్రీ పెరుమాళ్ళ సాయి సురేష్ కుమార్, తండ్రి: [illegible] పేరునగల ఎ. 1.00 సెంట్లు లేదా 4840 చ॥గ॥లు ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 28.00 లక్షలు	రూ. 2.80 లక్షలు
7	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ శ్రీ సాయి పద్మావతి ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ వి. నాగ పద్మావతి.	రూ. 420.38 లక్షలు	ఆస్తి నెం-1: [illegible] సర్వే నెం. 144/3, 8/2B, 8/1B, 8/3, 8/4, 144/6, [illegible] సర్వే నెం. 280/3B, సమీప డోర్ నెం. 4-77, డాక్యుమెంట్ నెం. 2156/2013 ప్రకారం శ్రీ [illegible] నాగిరెడ్డి, తండ్రి: వి. శేషిరెడ్డి గారి పేరునగల 266.66 చ॥గ॥ల విస్తీర్ణంతో ప్లాట్ నెం. 87. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 5.00 లక్షలు	రూ. 50,000/-
			ఆస్తి నెం-2: [illegible] సర్వే నెం. 300/[illegible], సమీప డోర్ నెం. 9-300, డాక్యుమెంట్ నెం. 3006/2015 ప్రకారం శ్రీ [illegible] తండ్రి: వి. శ్రీనివాసరెడ్డి గారి పేరునగల 435.60 చ॥గ॥ల విస్తీర్ణంతో ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.00 లక్షలు	రూ. 40,000/-
8	చంద్రమౌళీనగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ నాగేంద్ర కాటన్ కార్పొరేషన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ యేసుగంటి వెంకటరావు.	రూ. 1437.01 లక్షలు	గుంటూరు జిల్లా పరిధిలో ఏరియా, క్రొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, [illegible] అగ్రహారం, పాత సర్వే నెంబ. 21 & 23, పట్టా నెం.1053, డి. నెం. 15&16, సేల్‌డీడ్ నెం.7080/2009 & 7081/2009, తేది. 11.11.2009 ప్రకారం 1. శ్రీ యేసుగంటి శ్రీనివాసులు, 2. శ్రీ యేసుగంటి [illegible] తండ్రి: యేసుగంటి వెంకటేశ్వర్లు పేరునగల 2022.22 చ॥గ॥ల (ఐటమ్-1: ప్లాట్ నెం. 88 తూర్పుభాగం 505.55 చ॥గ॥లు +ఐటమ్-2: ప్లాట్ నెం. 88 దక్షిణభాగం 1516.67 చ॥గ॥లు) ఖాళీ ఇండస్ట్రియల్ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం	రూ. [illegible] లక్షలు	రూ. [illegible] లక్షలు
9	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ VLM ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ [illegible]	రూ. 324.56 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] డి.నెం. 9/5 మరియు 9/6, శ్రీ [illegible] పేరున గల 0.76 సెంట్లు ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 209 లక్షలు	రూ. 20.90 లక్షలు
10	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ బాలాజీ కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ [illegible] శ్రీనివాస రెడ్డి	రూ. 676.55 లక్షలు	గుంటూరు జిల్లా, చిలకలూరిపేట, [illegible] గ్రామం, డి.నెం. 18/1, 18/4, బ్లాక్ నెం.10, సమీప డోర్ నెం. 10-1, ప్లాట్ నెం. 6 విస్తీర్ణం 243.06 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం.7 విస్తీర్ణం 283.86 చ॥గ॥లు, మొత్తం 526.92 చ॥గ॥లు లేదా 440.50 చ॥మీ॥ల ఖాళీ స్థలం సేల్ డీడ్ నెం. 4170/2014 ప్రకారం శ్రీ [illegible] శ్రీనివాస రెడ్డి, తండ్రి: [illegible] రెడ్డి పేరున గలదు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.90 లక్షలు	రూ. 89,000
11	గుంటూరు మెయిన్ బ్రాంచ్ శ్రీ సాయి కాటన్ ట్రేడర్స్ ప్రొప్రయిటర్: శ్రీ పల్లిబోయిన వెంకటపతి(ఋణగ్రహీత) & పల్లిబోయిన అమరయ్య(హామీదారు).	రూ. 282.77 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, [illegible] రైల్వే [illegible] సమీప డోర్ నెం. 2-14-159/89, డి.నెం. 264/[illegible], ప్లాట్ నెం.39 నందు పల్లిబోయిన అమరయ్య, తండ్రి: [illegible] పేరున గల 200 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 21.98 లక్షలు	రూ. 2.20 లక్షలు
			ఆస్తి నెం-2: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, [illegible] ఎక్స్‌టెన్షన్, [illegible] రైల్వే స్టేషన్ దగ్గర, సమీప డోర్ నం. 2-14-159/89, డి.నెం. 264/[illegible], ప్లాట్ నెం.38 నందు [illegible] పేరున గల 200 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.* ఈ ఆస్తుల అమ్మకం SA 343/2019 మరియు SA 378/2018 ఫలితానికి లోబడి ఉంటుంది.	రూ. 21.00 లక్షలు	రూ. 2.10 లక్షలు
12	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ సింధూరఅరుణ విగ్రహం కాటన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్నర్లు శ్రీ [illegible] మురళి, శ్రీమతి [illegible] పుష్పలత & శ్రీ [illegible] శ్రీనివాసరావు	రూ. 626.61 లక్షలు	గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డిస్ట్రిక్ట్, [illegible] గ్రామ పంచాయితీ పరిధి, [illegible] గ్రామం, [illegible] ఫేజ్ 2, ప్లాట్ నం. 12, టౌన్ & కంట్రీ ప్లానింగ్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆమోదించిన ప్లాన్ ఎల్.పి నం. 12/2011/[illegible] డి.నం. [illegible] 11/[illegible], 11/[illegible], సేల్ డీడ్ నెం. 4867/2016 ప్రకారం శ్రీ [illegible] మురళీ పేరునగల 220 చ॥గ॥లు రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 4.36 లక్షలు	రూ. 43,600/-
13	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ అమరావతి కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ [illegible] సాంబశివరావు.	రూ. 343.85 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] సబ్ డిస్ట్రిక్ట్, [illegible] గ్రామం మరియు [illegible], డి నెం. 1063/7[illegible], సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6030/2016 ప్రకారం [illegible] సాంబశివరావు గారి పేరున గల మొత్తం 1622.20 చ॥గ॥లలో 3630 చ॥గ॥లు ఖాళీ భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 102.91 లక్షలు	రూ. 10.30 లక్షలు
14	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ [illegible] ఫుడ్ వేర్, ప్రొప్రయిటర్ శ్రీ [illegible] సాంబశివ రావు మరియు హామీదారు: శ్రీమతి [illegible] సుధారాణి.	రూ. 376.97 లక్షలు	గుంటూరు జిల్లా, అమరావతి మండలం, [illegible] గ్రామపంచాయితీ, [illegible] డి.నెం. 88/1[illegible], డాక్యుమెంట్ నెం. 1354/2015 ప్రకారం [illegible] పేరునగల 242.00 చ॥గ॥ల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 7.06 లక్షలు	రూ. 0.79 లక్షలు
15	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ సాయి వినాయక కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ నల్లపనేని రామాంజనేయులు.	రూ. 373.51 లక్షలు	ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ రిజిస్ట్రార్, [illegible] గ్రామం, [illegible] పాలెం గ్రామ పంచాయితీ, డి.నం. 138/2, సేల్ డీడ్ నం. 112/2011, తేది 27.01.2014 ప్రకారం శ్రీ నల్లపనేని [illegible] పేరున గల 264.00 చ॥గ॥ల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 14.97 లక్షలు	రూ. 1.50 లక్షలు
			ఆస్తి నెం.2: గుంటూరు జిల్లా, [illegible] సబ్-డిస్ట్రిక్ట్, [illegible] గ్రామ పంచాయితీ, [illegible] గ్రామం, డి.నెం. 311, 313, 368/1, సేల్ డీడ్ నెం. 3447/2006, తేది: 07.09.2006 ప్రకారం శ్రీ నల్లపనేని రామాంజనేయులు(ప్రొప్రయిటర్), తండ్రి: [illegible] పేరున గల ఎ. 2.65 సెంట్లు (ఎ. 2.25 సెంట్లు+ఎ. 0.40 సెంట్లు) వ్యవసాయేతర భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 110.06 లక్షలు	రూ. 11.01 లక్షలు
16	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ చైతన్య ఎంటర్‌ప్రైజెస్ పెయింటర్స్ ఫ్యాక్టరీ పార్ట్నర్లు శ్రీ అన్నం శ్రీనివాసరావు, శ్రీమతి అన్నం [illegible] & శ్రీ ఎ.వి.ఎన్. మాణిక్యరావు	రూ. 2197.24 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, [illegible] గ్రామ పంచాయితీ మరియు గ్రామం, డి.నెం. 364, డాక్యుమెంట్ నెం. 7217/2009 ప్రకారం శ్రీమతి అన్నం [illegible] గారి పేరునగల ఎ. 1.59 సెంట్ల భూమితో అందులోని భవనం మరియు ఇతర సివిల్ నిర్మాణాలు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 177.50 లక్షలు	రూ. 17.75 లక్షలు
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, [illegible] మండలం, [illegible] పంచాయితీ మరియు గ్రామం, డి.నెం. 364, శ్రీమతి అన్నం [illegible] గారి పేరునగల ఎ. 1.59 సెంట్ల భూమిలో ఉంచిన మెషినరీ యూనిట్లు. ఆస్తి నెం.1 అనగా ఫ్యాక్టరీ భూమి మరియు బిల్డింగ్ అమ్మకం జరిగే ఆస్తి నెం.2 అనగా ప్లాంట్ మరియు మెషినరీ యొక్క అమ్మకమునకు లోబడి ఉంటుంది.	రూ. 95.85 లక్షలు	రూ. 9.59 లక్షలు
			ఆస్తి నెం-3: గుంటూరు జిల్లా, [illegible] మండలం, [illegible] పంచాయితీ & గ్రామం, [illegible] డి.నెం. 308, సేల్‌డీడ్ నెం. 2689/2012 ప్రకారం 44 సెంట్లు లేదా 2129 చ॥గ॥లు ఖాళీ భూమి మరియు అందలి ఎసిసి షెడ్. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 47.00 లక్షలు	రూ. 4.70 లక్షలు
17	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ సాయి కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ పుఠిమెట్ల సుబ్బారావు.	రూ. 500.05 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, [illegible] గ్రామ పంచాయితీ, [illegible] గ్రామం, ప్లాట్ నం.71, డి. నం. 1104, సేల్ డీడ్ నం.3863/2015 ప్రకారం శ్రీ పుఠిమెట్ల సుబ్బారావు తండ్రి: పి.ఆంజనేయులు పేరున గల 211 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.00 లక్షలు	రూ. 80,000/-
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, [illegible] పరిధి, [illegible] గ్రామపంచాయితీ, ప్లాట్ నెం.68, డి. నెం. 249/2A, 249/2B, 249/1 & 249/2B, సేల్ డీడ్ నెం.7770/2014 ప్రకారం శ్రీ పుఠిమెట్ల సుబ్బారావు, తండ్రి: పి. ఆంజనేయులు పేరునగల 214 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 11.00 లక్షలు	రూ. 1.10 లక్షలు
			ఆస్తి నెం-3: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, కొత్త [illegible] పరిధి, [illegible] గ్రామపంచాయితీ, ప్లాట్ నెం.67, డి. నెం. 249/2A, 249/2B, 249/1 & 249/2B, సేల్ డీడ్ నెం.4403/2014 ప్రకారం శ్రీమతి పుఠిమెట్ల సుజాత, భర్త: పి.సుబ్బారావు పేరునగల 225.89 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 11.00 లక్షలు	రూ. 1.10 లక్షలు
			ఆస్తి నెం-4: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, [illegible] గ్రామపంచాయితీ, [illegible] గ్రామం, ప్లాట్ నెం.70, డి. నెం. 1104, సేల్ డీడ్ నెం.3862/2015 ప్రకారం శ్రీ పుఠిమెట్ల సుబ్బారావు, తండ్రి: పి.ఆంజనేయులు పేరునగల 211 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.00 లక్షలు	రూ. 80,000/-
			ఆస్తి నెం-5: గుంటూరు జిల్లా, [illegible] సబ్-డిస్ట్రిక్ట్, [illegible] గ్రామపంచాయితీ, ప్లాట్ నెంబ. 57 & 58 [illegible] డి. నెం. 1, [illegible] డి. నెం. 11, సేల్ డీడ్ నెం.1922/2006 ప్రకారం, శ్రీ పుఠిమెట్ల [illegible] & శ్రీ పుఠిమెట్ల లక్ష్మీ రమేష్ పేరునగల 200 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.40 లక్షలు	రూ. 84,000/-

ఆస్తి తనిఖీ తేది & సమయం: 07.08.2023, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ విజయవాడ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695, 0866-2486566.
రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్, విజయవాడ కలెక్షన్ అకౌంట్ నెం. 209272434. ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0006682 కు తేది: 11.08.2023, సా॥ 4.30 గం. లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని, బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.

తేది: 24.07.2023, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సీఎం జిల్లా వారైతే అనర్హులా!

సాక్షి, అమరావతి: విదేశీయులు మన దేశంలో కంపెనీలు, పరిశ్రమలు స్థాపిస్తున్నారు. మన రాష్ట్రం నుంచి ఎంతో మంది దేశ, విదేశాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు ఆ ఊరు, ఈ ఊరు అనే తేడా లేదు. జిల్లా నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు ఎక్కడైనా అర్హత ఉన్న ఎవరైనా చట్టం, నిబంధనల మేరకు ఏదైనా చేయవచ్చు. దీనిని విశ్వవ్యాప్తంగా ఎవరూ కాదనరు. కానీ ఈనాడుకు మాత్రం సీఎం సొంత జిల్లా వారు ఎలాంటి వ్యాపారాలు చేయకూడదని, టెండర్లు దక్కించుకోకూడదన్న అభిప్రాయం నరనరానా జీర్ణించుకుపోయింది. అందుకే వారు వ్యాపారాలకు అనర్హులనేలా కథనాలు అల్లుతోంది. పెరుగుతున్న రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చ దానికి సీలేరులో రెండు అదనపు విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (ఏపీ జెన్‌కో) టెండర్లు పిలిచింది. అత్యంత పారదర్శకంగా బిడ్లు ఆహ్వానించి, రివర్స్ టెండరింగ్ ద్వారా టెండరు ఖరారు చేసింది. కానీ ఇదంతా తప్పన్నట్టు 'ఈనాడు' శుక్రవారం ఓ తప్పుడు కథనాన్ని ప్రచురించింది. ఆ పత్రిక అధినేత రామోజీరావు పచ్చళ్లు అమ్ముకోవచ్చు.. పత్రికనూ నడుపుకోవచ్చు.. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తయారు చేసే కంపెనీకి మాత్రం విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు టెండర్ ఇవ్వకూడదు. వారికి, వారు కొమ్ముకాస్తున్న వారికి ఒక న్యాయం.. సీఎం సొంత జిల్లా వారైతే మరో న్యాయం.. ఇదేం రామోజీ జర్నలిజం. ఏపీ జెన్‌కో వెల్లడించిన వివరాల ప్రకారం ఈ టెండర్లలో వాస్తవాలు అంశాల వారీగా ఇలా ఉన్నాయి.

ఆరోపణ: వైఎస్సార్ జిల్లాకు చెందిన షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం మరో భారీ విద్యుత్ ప్రాజెక్టును కట్టబెట్టింది. ఈ సంస్థ వైఎస్సార్ జిల్లాకు చెందిన వ్యక్తికి సంబంధించినది కావడమే దానికి ఉన్న ఏకైక అర్హత.

వాస్తవం: ఏపీ జెన్‌కో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన రివర్స్ టెండరింగ్ ద్వారానే షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ ఈ కాంట్రాక్టును కైవసం చేసుకుంది. ఇందులో ఏపీ జెన్‌కో, ప్రభుత్వం ప్రమేయం ఏమీ లేదు. ఈ కన్సార్టియం భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన ప్రతిష్టాత్మక బీహెచ్‌ఈఎల్‌తో ఈ ప్రాజెక్టు యంత్ర పరికరాల సరఫరాకు అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రస్తుతం ఉన్న యూనిట్లకు కూడా బీహెచ్‌ఈఎల్ యంత్ర పరికరాలు సరఫరా చేసింది. కన్సార్టియంలోని మరో కంపెనీ పీఈఎస్‌కు ఇదివరకే ఈ ప్రాజెక్టులో సివిల్ పనులు చేసిన అనుభవముంది. ఈ విషయాలన్నీ పరిగణనలోకి తీసుకుని, కాంట్రాక్టు సంస్థను ఎంపిక చేసింది. ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 2024కల్లా పూర్తవుతాయి.

ఆరోపణ: దిగువ సీలేరులో రెండు అదనపు యూనిట్ల నిర్మాణానికి అయ్యే వ్యయం, జీఎస్టీ, ఆలస్యానికి అయ్యే వడ్డీతో కలిపి రూ. 571 కోట్ల రుణాన్ని గ్రామీణ విద్యుత్ సంస్థ (ఆర్‌ఈసీ) నుంచి ప్రభుత్వం తీసుకుంది.

వాస్తవం: పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి ప్రాజెక్టుల నిర్మాణం కోసం రుణం తీసుకోవడం సర్వసాధారణం. ఇందులో తప్పేముంది?

ఆరోపణ: ఇప్పటికే షిర్డీ సాయి, దాని అనుబంధ సంస్థలకు రూ. 92 వేల కోట్ల విలువైన వివిధ విద్యుత్ ప్రాజెక్టులను ప్రభుత్వం కట్టబెట్టింది.

వాస్తవం: ఏపీ జెన్‌కోగానీ, డిస్కంలు గానీ నామినేషన్ పద్ధతిలో ఏ పనులూ ఎవరికీ కేటాయించలేదు. వివిధ ప్రాజెక్టుల కోసం పారదర్శకంగా టెండర్లు నిర్వహించాయి. అర్హతల మేరకు పోటీ బిడ్డింగ్‌లో పాల్గొని ఏ సంస్థ అయినా పనులు దక్కించుకోవచ్చు.

ఆరోపణ: ట్రాన్స్‌ఫార్మర్లు తయారు చేసే కంపెనీకి జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రభుత్వం కట్టబెట్టింది.

వాస్తవం: అంతర్జాతీయ పోటీ బిడ్డింగ్ (గ్లోబల్ టెండర్లు– ఇ ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం) ద్వారా ఏపీ జెన్‌కో టెండర్లు పిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జుడిషియల్ కమిషన్ కూడా సమీక్షించి ఈ ప్రాజెక్టు టెండర్లకు ఆమోదం తెలిపింది. రాఘవ ఎంటర్‌ప్రైజెస్, ఎన్‌సీసీ, పీఈఎస్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిపి షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ జాయింట్ వెంచర్ సంస్థ బిడ్లు దాఖలు చేసింది. టెండర్లలో కోట్ అయిన అతి తక్కువ మొత్తాన్ని గరిష్టంగా తీసుకుని ఏపీజెన్‌కో రివర్స్ టెండర్లు నిర్వహించింది. ఈ రివర్స్ టెండరింగ్‌లో షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ తక్కువ మొత్తానికి ప్రాజెక్టు పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చి కాంట్రాక్టు దక్కించుకుంది. రెండు దశల (సాంకేతిక, ఆర్థిక) బిడ్డింగ్ ప్రాతిపదికన ప్రాజెక్టును అభివృద్ధి చేసేందుకు సంస్థను ఎంపిక చేసింది. రివర్స్ టెండరింగ్ ప్రక్రియ వల్ల ఏపీ జెన్కోకు దాదాపు రూ.10 కోట్లు ఆదా అయ్యింది.

ఆరోపణ: ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పర్యావరణ, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) అనుమతులు రాకముందే హడావుడి చేసింది.


వాస్తవం: విద్యుత్ కేంద్రం ప్రతిపాదనను ఏపీఈఆర్‌సీకి ముందే చెప్పారు. ప్రతిపాదనను పరిశీలించి డిస్కంలు, జెన్‌కో కొనుగోలు ఒప్పందం (పీపీఏ) కుదుర్చుకుని కమిషన్ అనుమతి కోసం అప్పుడు పంపాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అనుమతి ఈ నెల 7న వచ్చింది. ఈ ప్రాజెక్టు పెట్టుబడి వ్యయం రూ.1000 కోట్లు దాటనందున కేంద్ర విద్యుత్ ప్రాధికారిక సంస్థ (సీఈఏ) అనుమతి అవసరం లేదు.

ఆరోపణ: రెండు కొత్త యూనిట్లు నిర్మించడం వల్ల దిగువ సీలేరు ప్రాజెక్టు నుంచి అదనంగా ఒక్క యూనిట్ విద్యుత్ కూడా ఉత్పత్తి అయ్యే పరిస్థితి లేదు.

వాస్తవం: జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి మన గ్రిడ్ అవసరాలకు అనుగుణంగా మార్చుకునే వెసులుబాటు ఉంటుంది. ప్రస్తుతం ఉన్న నాలుగు 115 మెగావాట్ల యూనిట్లు ఏటా దాదాపు 1100 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేస్తున్నాయి. దిగువ సీలేరు విద్యుత్ కేంద్రం మొట్టమొదట నిర్మించినప్పుడే ఆరు యూనిట్ల ఏర్పాటుకు కావలసిన ప్రధాన మౌలిక సదుపాయాలు కల్పించారు. దీంతో అదనంగా మరో రెండు 115 మెగావాట్ల యూనిట్లు నిర్మించాలని ఏపీ జెన్‌కో నిర్ణయించింది. కొత్త యూనిట్లు నెలకొల్పడం వల్ల ఈ విద్యుత్ కేంద్రం గరిష్ట లోడ్ సామర్థ్యం పెరుగుతుంది. దాంతో మార్కెట్ నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనవలసిన అవసరం తగ్గుతుంది. ప్రతి 115 మెగావాట్ల యంత్రం పీక్ డిమాండ్ సమయంలో సగటున 175 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి చేయగలదు. దీనివల్ల డిస్కంలకు ఏటా 350 మిలియన్ యూనిట్లు విద్యుత్ మార్కెట్‌లో కొనాల్సిన అవసరం తగ్గి, ఆ మేరకు లాభం చేకూరుతుంది. పీక్ సమయాల్లో మార్కెట్ రేటు యూనిట్‌కు దాదాపు రూ.10 ఉంటోంది. సరాసరి పీక్ లోడ్ విద్యుత్ ధర రూ.8.0 అనుకున్నా ఈ రెండు యూనిట్ల వల్లా ఏటా దాదాపు రూ .280 కోట్లు ఆదా అవుతుంది.

నా వాంగ్మూలాన్ని తప్పగా రికార్డు చేశారు

▶ మొదటి పేజీ తరువాయి



ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. సీబీఐ డైరెక్టర్‌ని, వివేకా కేసు విచారణాధికారి (ఏఎస్పీ)ని ప్రతివాదులుగా చేర్చారు. పిటిషన్‌లో ఆయన పేర్కొన్న వివరాలు.. 'ఏప్రిల్ 29న నేను వాంగ్మూలం ఇస్తుండగా.. అధికారి మరొకరిని లోపలికి పిలిచారు. ఆయన ల్యాప్‌ట్యాప్‌తో వచ్చి ఏదో రికార్డు చేసుకున్నాడు. ఆయన ఏం రికార్డు చేసింది నాకు చూపించలేదు. కనీసం చదివి వినిపించలేదు. నాకు తెలిసినంతవరకు నా వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో రికార్డు కూడా చేయలేదు. సీబీఐ నా స్టేట్‌మెంట్‌ను తప్పుడు రికార్డు చేసినట్లు మే 17న ఓ పత్రికలో ప్రచురితమైన వార్త ద్వారా తెలుసుకున్నా. నా వాంగ్మూలం గురించి నేను ఎవరి వద్దా ప్రస్తావించలేదు. కానీ, ఆ పత్రికలో ఎలా వచ్చిందో నాకు అర్థంకాలేదు. ఆశ్చర్యం వేసింది. ఆ పత్రికలో పేర్కొన్నదంతా అసత్యపూరితం. పత్రికలో వచ్చిన దానిపై ఎల్రక్టానిక్ మీడియా చర్చా కార్యక్రమాలు పెట్టడంతో నేను విలేకరుల సమావేశం పెట్టి.. ఆ పత్రికది కట్టుకథ అని చెప్పాల్సి వచ్చింది. సీబీఐ నమోదు చేసింది కూడా నేను చెప్పింది కాదని తెలిసింది. అయితే సీఆర్‌పీసీ 161 కింద రికార్డు చేసిన కాపీ నావద్ద లేనందున నా వాంగ్మూలం తప్పుగా పేర్కొన్న విషయాన్ని తెలుసుకోలేకపోయా. 2019 మార్చి 15న ఉదయం 5.30 గంటల సమయంలో అటెండరు వచ్చి అమ్మ (భారతి) పిలుస్తున్నారంటూ జగన్‌కు చెప్పాడని తాను చెప్పినట్లు, బయటకు వెళ్లిన జగన్ పది నిమిషాల తరువాత తిరిగివచ్చి చిన్నాన్న ఈజ్ నో మోర్ అని అన్నారని, షాక్‌కు గురైన మేము కడపకు వెళ్లాలని ఆయనకు సూచించి బయటకు వచ్చేశామని జూన్ నెలలో వేసిన చార్జిషీట్‌లో సీబీఐ పేర్కొంది. ఈ విషయం పత్రికల్లో వచ్చిన సమాచారం ద్వారా నాకు తెలిసింది.

ఏం చెప్పానంటే..

ఏప్రిల్ 29న నన్ను విచారించిన అధికారికి స్పష్టంగా ఏం చెప్పానంటే.. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో తయారీ సమావేశం 2019 మార్చి 15న ఉదయం సుమారు 5 గంటలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంట్లో ప్రారంభమైంది. అరగంట తర్వాత ఒక అటెండర్ సమావేశగది తలుపు తట్టాడు. బయటికి వెళ్లి విషయం తెలుసుకుని వచ్చిన ఓఎస్డీ.. జగన్ చెవిలో ఏదో చెప్పారు. దీంతో జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతికి, ఆశ్చర్యానికి గురయ్యారు. 'చిన్నాన్న చనిపోయారు' అని చెప్పారు. అంతేతప్ప జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన జీవిత భాగస్వామి పిలవడం లాంటివి ఏమీ చెప్పలేదు. దురదృష్టవశాత్తు నేను చెప్పింది సీబీఐ సరిగ్గా రికార్డు చేయలేదు. చార్జిషీట్‌లో సీబీఐ పేర్కొంది పూర్తిగా అసంబద్ధం. దర్యాప్తును తప్పుదారి పట్టించి.. ఇతరులను కేసులో ఇరికించే ధోరణితోనే సీబీఐ ఇలా తప్పుగా పేర్కొంది. నా స్టేట్‌మెంట్‌పై సంతకం చేసిన అధికారి, నన్ను విచారించిన అధికారి ఒకరు కాదు. దర్యాప్తు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని రాజ్యాంగ ధర్మాసనాలు పదేపదే చెబుతున్నా.. కొందరు మాత్రం వాటిని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. దర్యాప్తు చేయడం అంటే అస్పష్టమైన సత్యాన్ని బయటికి తీసుకురావడం. కానీ, ఇక్కడ అధికారులు అలా వ్యవహరించలేదు. నేను చెప్పకున్నా చెప్పినట్లు సీబీఐ తప్పుడు వాంగ్మూలాన్ని సమర్పించడం ఎంత మాత్రం సరికాదు. ఇతర వ్యక్తులను చిక్కుల్లో పడేసేందుకే సీబీఐ తప్పుడు సమాచారం చేర్చింది. ఈ అంశాలను పరిశీలించి హైదరాబాద్ సీబీఐ కోర్టులో సమర్పించిన చార్జిషీట్ నుంచి తప్పుడు వాంగ్మూలాన్ని తొలగించాలి.'

మాయల ఫకీరు బాబు మాయలో పడొద్దు

- పురందేశ్వరి వ్యాఖ్యలపై మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కౌంటర్

సాక్షి, విశాఖపట్నం: బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాటలు ఆమె మరిది చంద్రబాబు స్క్రిప్టులా ఉన్నాయి తప్ప సొంతంగా మాట్లాడారని అనిపించడంలేదని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఆమె బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలా? లేక బాబు గారి జనతా పార్టీకి అధ్యక్షురాలా? అనే సందేహం వస్తోందన్నారు. మంత్రి శుక్రవారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. మాయల ఫకీరు చంద్రబాబు ట్రాప్‌లో పడితే పురందేశ్వరి భర్త దగ్గుబాటి వెంకటేశ్వర్లు రాజకీయ జీవితం భూస్థాపితం అయిపోయినట్లే ఆమె రాజకీయ జీవితమూ ముగిసిపోతుందని చెప్పారు. ఆమె భర్త ఆనాడు రాసిన పుస్తకానికి పార్ట్–2 రాయాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలన్నీ మద్యం ఆదాయంతోనే ఇస్తున్నారని అంటున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మద్యం లేదా? ఆదాయం రావడంలేదా అని ప్రశ్నించారు. వివిధ విభాగాల ఆదాయంతోనే ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వ నిర్ణయాలు, హామీలను అమలు చేస్తారని చెప్పారు. పురందేశ్వరి ఆమె మరిది బాబు హయాంలోని భూ కుంభకోణాలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. విశాఖ ఎంపీగా చేసిన ఆమె విశాఖ రైల్వే జోన్‌పైన, విశాఖ ఉక్కు పైన ఎందుకు మాట్లాడటంలేదని నిలదీశారు.

ఏపీ ఇన్ పార్లమెంట్

ప్రత్యేకదళాల్లో చేరికకు లింగభేదం లేదు

సాక్షి, న్యూఢిల్లీ: భారత సాయుధ దళాల్లోని ప్రత్యేకదళాల్లో చేరడానికి లింగభేదం లేదని కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి అజయ్ భట్ తెలిపారు. గుణాత్మక అవసరాల మేరకు ఎంపిక, విజయవంతమైన శిక్షణ పూర్తిచేస్తే మహిళా అధికారులు ఎలాంటి లింగభేదం లేకుండా ప్రత్యేకదళాల్లో స్వచ్ఛందంగా చేరడానికి అర్హులని చెప్పారు. లోక్‌సభలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఎంపీలు వంగా గీత, బి.వి.సత్యవతి, గొడ్డేటి మాధవి, ఆదాల ప్రభాకరరెడ్డి ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. భారత వైమానిక దళంలో ఇద్దరు మహిళలు ప్రత్యేకదళాల శిక్షణకు స్వచ్ఛందంగా వచ్చారని, అయితే వారు ఉత్తీర్ణత సాధించలేకపోయారని తెలిపారు. నేవీలో 20 మంది అగ్నివీర్‌లు ప్రత్యేకదళంలో చేరడానికి పరీక్షకుహాజరయ్యారని, వారెవరూ అర్హత సాధించలేకపోయారని చెప్పారు.

దేశవ్యాప్తంగా 122 మంది మెడికోల ఆత్మహత్య

దేశవ్యాప్తంగా 559 వైద్య కళాశాలలు ఇచ్చిన సమాచారం మేరకు 122 మంది వైద్య విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని కేంద్ర ఆరోగ్యశాఖ సహాయమంత్రి భారతీప్రవీణ్ పవార్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ బాలశౌరి ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ.. నేషనల్ మెడికల్ కమిషన్‌లోని యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆర్‌టీఐ దరఖాస్తుకు సమాధానంగా ఐదేళ్లలో ఆత్మహత్యలు, డ్రాప్ అవుట్‌ల వివరాలు ఇచ్చిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పీజీలో ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకోగా.. తొమ్మిది కళాశాలల్లో 38 మంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అయ్యారని తెలిపారు. ఎంబీబీఎస్‌లో మూడు కళాశాలల్లో ఐదుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా.. ఆరు కళాశాలల్లో 13 మంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అయ్యారని చెప్పారు.

మైన్స్ మినరల్స్ సవరణ బిల్లుకు వైఎస్సార్‌సీపీ మద్దతు

మైన్స్, మినరల్స్ సవరణ బిల్లు–2023కు వైఎస్సార్‌సీపీ మద్దతు తెలిపింది. ఈ బిల్లుపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన చర్చలో వైఎస్సార్‌సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం 16,604 ఎకరాల్లో 16 బీచ్‌శాండ్ మినరల్స్ బేరింగ్ ఏరియాలను ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు రిజర్వు చేసిందని తెలిపారు. 14 మినరల్ బేరింగ్ ఏరియాలకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ బీచ్‌శాండ్ మినరల్స్ ప్రాజెక్టులు అభివృద్ధి చేయాలని ఏపీ ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. ఏపీ ప్రభుత్వం వైఎస్సార్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ స్థాపించి వైఎస్సార్ జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తద్వారా రాయలసీమ ప్రజలకు స్థిరమైన ఉపాధి, జీవనోపాధి అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు. ఉక్కు కర్మాగారం ఏడాదికి మూడు మిలియన్ టన్నుల సామర్థ్యంతోపాటు హై–గ్రేడ్ స్టీల్ ఉత్పత్తిపై దృష్టి సారిస్తుందని తెలిపారు.

సినిమా



ధనుష్

పట్టుకుంటే పది వేలు

బందిపోటుగా, హంతకుడిగా ముద్రపడిన 'కెప్టెన్ మిల్లర్'ను పట్టుకున్న వారికి పదివేల రూపాయల రివార్డును ప్రకటిస్తూ 1930లో ఓ పోలీస్ నోట్ విడుదలైంది. మరి.. అప్పటి ప్రభుత్వానికి కెప్టెన్ మిల్లర్ చిక్కాడా? అసలు అతని కథ ఏంటి? అనే ప్రశ్నలకు సమాధానాలు డిసెంబరులో థియేటర్స్‌లో దొరుకుతాయి. ధనుష్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో టీజీ త్యాగరాజన్, సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. శుక్రవారం (జూలై 28) ధనుష్ బర్త్ డే. ఈ సందర్భంగా 'కెప్టెన్ మిల్లర్' టీజర్‌ను విడుదల చేసి, సినిమాను డిసెంబరు 15న విడుదల చేస్తున్నట్లుగా చిత్ర యూనిట్ వెల్లడించింది. హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో 'కెప్టెన్ మిల్లర్'లో కీలక పాత్ర చేసిన హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ– ''ఇది నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. ఈ సినిమా కాకుండా ధనుష్ అన్న దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డీ 50'లోనూ ఓ కీలక పాత్రలో నటిస్తున్నాను'' అని అన్నారు. ''1930–1940 నేపథ్యంలో ఈ సినిమా కథనం ఉంటుంది. యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయి'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ప్రియాంకా అరుళ్ మోహనన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్ కీ రోల్ చేస్తున్నారు.

నెచ్చెలి విసిరినది వెచ్చని వల...

'ఖుషీ నువ్వు కనబడితే.. ఖుషీ నీ మాట వినబడితే...' అంటూ మొదలైంది 'ఖుషి' సినిమా టైటిల్ సాంగ్. విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన చిత్రం ఇది. శివ నిర్వాణ దర్శకత్వంలో నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించారు. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఈ చిత్రం సెప్టెంబరు 1న విడుదల కానుంది. ఈ సినిమా టైటిల్ సాంగ్ లిరికల్ వీడియోను శుక్రవారం విడుదల చేశారు. 'ఖుషీ నువ్వు కనబడితే' అని మొదలై, 'హే నెచ్చెలి నెచ్చెలి వచ్చి విసిరినది వెచ్చని వెచ్చని వల.. హే ముచ్చటగా నను గిల్లి గిచ్చినది కల..' అంటూ సాగుతుందీ పాట. దర్శకుడు శివ నిర్వాణ ఈ పాటకు లిరిక్స్ అందించగా, ఈ చిత్ర సంగీత దర్శకుడు హిషామ్ అబ్దుల్ వాహబ్ పాడారు.



సమంత, విజయ్ దేవరకొండ

లక్కీ భాస్కర్



దుల్కర్ సల్మాన్

'మహానటి, సీతారామం' వంటి వరుస విజయాల తర్వాత తెలుగులో దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రానికి 'లక్కీ భాస్కర్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ధనుష్‌తో 'సార్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తున్నారు. శుక్రవారం (జూలై 28) దుల్కర్ సల్మాన్ పుట్టినరోజుని పురస్కరించుకుని ఈ చిత్రానికి 'లక్కీ భాస్కర్' అనే టైటిల్‌ని ప్రకటించారు. ''నమ్మశక్యం కాని విధంగా ఉన్నత శిఖరాలకు చేరిన ఒక సాధారణ మనిషి కథగా 'లక్కీ భాస్కర్' రూపొందుతోంది. ఈ చిత్రం ద్వారా వెంకీ అట్లూరి మరో విభిన్న కథాంశంతో ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమవుతున్నారు'' అని నిర్మాతలు అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్ కుమార్.

'కాంత'.. దుల్కర్ బర్త్ డే సందర్భంగా 'కాంత' అనే మరో చిత్రం ప్రకటన వెల్లడైంది. ఈ చిత్రంలో దుల్కర్ హీరోగా నటించడంతో పాటు రానాతో కలిసి నిర్మిస్తున్నారు. గతంలో 'నిలా' చిత్రం, 'ద హంట్ ఆఫ్ వీరప్పన్' డాక్యుమెంటరీ సిరీస్‌లకు దర్శకత్వం వహించిన దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ 'కాంత'ను తెరకెక్కించనున్నారు.



అదితీరావ్ హైదరి

తొలి అడుగు

ఇటు సౌత్.. అటు నార్త్.. కాస్త ఖాళీ దొరికితే డిజిటల్ వరల్డ్... ఇలా వరుస ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉంటున్నారు హీరోయిన్ అదితీరావ్ హైదరి. అయితే తొలిసారి ఈ బ్యూటీ ఓ ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని కోలీవుడ్ సమాచారం. తమిళ దర్శక–నటుడు రాజేష్ ఎమ్. సెల్వ ఇటీవల కథానాయిక ప్రాధాన్యంగా సాగే ఓ కథ తయారు చేశారని, ఈ కథ విని, ఇందులోని పాత్ర నచ్చడంతో అదితీరావ్ హైదరి పచ్చ జెండా ఊపారని కోలీవుడ్ టాక్. ఈ సినిమా షూటింగ్ వచ్చే నెలలో ఆరంభం కానుందట. లేడీ ఓరియంటెడ్ చిత్రాల పరంగా అదితీకి ఇది తొలి అడుగు. మరి.. ఈ తొలి అడుగుతో ఈ తరహా చిత్రాలు ఇంకెన్ని చేస్తారో చూడాలి. ఇక 'సమ్మోహనం, వి, అంతరిక్షం, మహాసముద్రం' వంటి చిత్రాలతో అదితీరావ్ హైదరి తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే.

అంతా మంచే జరుగుతుంది

- విష్ణు మంచు



తేజ్, విష్ణు మంచు, రిషిక

''ఇండస్ట్రీలో ఓ యాక్టర్‌కి, మేకప్ మేన్‌కి ఉన్న బంధం భార్యాభర్తల్లాంటిది. నేను చిన్నప్పటి నుంచి మేకప్‌మేన్ చంద్రగారిని చూస్తున్నాను. ఓ రైటర్‌గా, డైరెక్టర్‌గా, నిర్మాతగా సినిమా చేయటం అంత సులభం కాదు.. ఆయన మంచి మనసుకి అంతా మంచే జరుగుతుంది. 'మాధవే మధుసూదనా' సినిమా పెద్ద సక్సెస్ కావాలి'' అని హీరో విష్ణు మంచు అన్నారు. తేజ్ బొమ్మదేవర, రిషికా లోక్రే జంటగా రూపొందుతోన్న చిత్రం 'మాధవే మధుసూదనా'. బొమ్మదేవర శ్రీదేవి సమర్పణలో బొమ్మదేవర రామచంద్ర రావు స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం టీజర్‌ను విష్ణు మంచు రిలీజ్ చేశారు. బొమ్మదేవర రామచంద్ర రావు మాట్లాడుతూ–'' నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన అన్నపూర్ణ స్టూడియో సంస్థకు, నాగార్జునగారికి రుణపడి ఉంటాను. మోహన్ బాబుగారు సింగపూర్‌లో ఉండటం వల్ల ఆయన స్థానంలో విష్ణుని పంపించినందుకు కృతజ్ఞతలు'' అన్నారు.

హద్దుల్లో ఉంటే అడ్డే ఉండదు

- హీరోయిన్ శ్రీలీల



''చిత్ర పరిశ్రమ అనేది గౌరవం ఉన్న ఇండస్ట్రీ. మన హద్దుల్లో మనం ఉండి సినిమాలు చేసుకుంటే అడ్డేదీ ఉండదు.. ఎలాంటి ఇబ్బందులు రావు. తెలుగమ్మాయి అయిన హీరోయిన్ ప్రణవికి నేను ఇచ్చే సలహా ఇదే'' అని హీరోయిన్ శ్రీలీల అన్నారు. సంజయ్ రావు, ప్రణవి మానుకొండ జంటగా ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహించిన చిత్రం 'స్లమ్ డాగ్ హజ్బెండ్'. అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి నిర్మించిన ఈ సినిమా రిలయన్స్ ఎంటర్‌టైన్మెంట్ ద్వారా నేడు రిలీజవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకకి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీలీల మాట్లాడుతూ– ''స్లమ్ డాగ్ హజ్బెండ్ సినిమా సూపర్ హిట్ కావాలి'' అన్నారు. ''మా సినిమాలో వినోదం, భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి'' అన్నారు ఏఆర్ శ్రీధర్. ''శ్రీలీల, వైష్ణవీ చైతన్య, ప్రణవి తెలుగు అమ్మాయిలే. నా కొత్త సినిమాకు తెలుగు అమ్మాయినే హీరోయిన్‌గా తీసుకుంటా'' అన్నారు డైరెక్టర్ బుచ్చిబాబు సానా. ''స్లమ్ డాగ్ హజ్బెండ్ హిట్ అయితే మరో పది మంది కొత్తవాళ్లకు అవకాశాలు ఇస్తాం'' అన్నారు అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి.

రీల్స్

డబుల్ ఇస్మార్ట్‌లో..



సంజయ్ దత్

తెలుగులో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఆలోచనలో ఉన్నారట బాలీవుడ్ నటుడు సంజయ్ దత్. ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజా డీలక్స్' (ప్రచారంలో ఉన్న టైటిల్) చిత్రంలో సంజయ్ దత్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నట్లుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా రామ్ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న 'డబుల్ ఇస్మార్ట్' చిత్రంలోని ఓ కీలక పాత్రకు సంజయ్ దత్‌ను సంప్రదించిందట చిత్ర యూనిట్. ఈ చిత్రంలో భాగం కావడానికి సంజయ్ దత్ సుముఖంగా ఉన్నారని టాక్.

కేరాఫ్ దెయ్యం...



రవిబాబు

ఒకప్పుడు గ్రామాల్లో మాతంగులుగా జీవించిన వారిలో ఒక స్త్రీ జీవితం ఆధారంగా రూపొందిన చిత్రం 'భయం.. కేరాఫ్ దెయ్యం'. మాతంగిగా రమ్య, మాంత్రికుడిగా నటుడు–దర్శకుడు రవిబాబు, తాంత్రికుడిగా నటుడు సత్యప్రకాష్ ముఖ్య పాత్రలు చేశారు. సీవీఎస్ఎం వెంకట రవీందర్ నాథ్ దర్శకత్వంలో పెదారికట్ల చేనెబోయిన్న నరసమ్మ, వెంకటేశ్వర్లు నిర్మించారు. ''హారర్, థ్రిల్లర్ అంశాలు జోడించి ఈ చిత్రాన్ని రూపొందించాం. ఇటీవల జరిపిన రెండో షెడ్యూల్‌లో రవిబాబుపై సీన్స్ తీశాం. కన్నడ, తెలుగు భాషల్లో నిర్మించిన ఈ చిత్రం విడుదల తేదీని త్వరలో తెలియజేస్తాం'' అని దర్శక–నిర్మాతలు అన్నారు.

రోడ్స్ బ్లాకు...



శివానీ, శ్రీ కమల్

'ఆకు పాకు ఇస్తరాకు.. ఆల్ సైడ్స్ రోడ్స్ బ్లాకు..' అంటూ సాగే పాట 'జిలేబి' చిత్రంలోనిది. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి', 'మన్మథుడు' వంటి చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు కె. విజయ భాస్కర్ కొంత గ్యాప్ తర్వాత తెరకెక్కించిన చిత్రం ఇది. శ్రీ కమల్, శివానీ రాజశేఖర్ జంటగా గుంటూరు రామకృష్ణ నిర్మించిన ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా సినిమాలోని 'ఆకు పాకు..' పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు మణిశర్మ స్వరకల్పనలో రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను రాహుల్ సిప్లిగంజ్ పాడారు.

ఓ ప్రేమకథ



మోక్ష, వికాస్ వశిష్ఠ, కుషిత

వికాస్ వశిష్ఠ, మోక్ష, కుషిత కళ్లపు హీరో హీరోయిన్లుగా అంజిరామ్ దర్శకత్వం వహించిన చిత్రం 'నీతోనే నేను'. ఈ సినిమా టైటిల్, పోస్టర్‌ను చిత్ర నిర్మాత ఎమ్. సుధాకర్ రెడ్డి బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేశారు. ''చదువుకునే టైమ్‌లోనే సినిమా తీయాలనే కల ఉండేది. మంచి టీమ్‌తో 'నీతోనే నేను' తీశాను'' అన్నారు ఎమ్. సుధాకర్ రెడ్డి. ''ఈ సినిమా కోసం టీమ్ ప్రాణం పెట్టి పని చేశారు'' అన్నారు అంజిరామ్. ''ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే చిత్రమిది'' అన్నారు వికాస్. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నవీన్, కెమెరామేన్ మురళీ మోహన్, మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ బి. కడగండ్ల పాల్గొన్నారు.